Visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం, 18 జూన్ 2024
పేజీలు : 04

# సాగుకు రైతన్నల సర్వం సిద్ధం

♦ ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ఖరీఫ్ అరుతడి పంటలు విత్తెందుకు సమాయత్తం

బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 17

బిచ్కుంద మండల వ్యాప్తంగా ఈ ఆదివారం రాత్రి 9 గంటల నుండి మొదలుకొని మరుసటి తెల్లవారు వరకు కురిసిన వర్షానికి మండల పరిధిలోని రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్లో బిచ్కుంద మండలంలో పెద్ద మొత్తంలో అరుతడి సాగులపైనే రైతులు ముగ్గు చూపే తరుణంలో కురిసిన వర్షానికి ఆనందం వ్యక్తం చేస్తూ అర్తడి పంటలైన సోయా పంట మొదలుకొని మినుము పెసర తొగర వంటి పంటలను విత్తుకునేందుకు సంసిద్ధం అవుతున్నారు. విత్తనాలు విత్తుకునేందుకు తమ భూముల్లో విత్తుకునేందుకు సరిపడిన అంత వర్షం పడితే చాలు అదును చూసుకొని పదును పెట్టేలా పంటలను విత్తుకొని పెద్ద మొత్తంలో అధిక దిగుబడులు సాధించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే తరహాలో ఇక్కడి రైతులు అర్తడి పంటల సాగుకే ప్రాధాన్యతన ఇస్తారు వర్షాకాలం ప్రారంభంలోనే సకాలంలో వర్షాలు కురవడం తో రైతులు సాగుకు సమాయుత్తం అయ్యే తరహాలో తమ చేలల్లో అరుతడి పంటల సాగులో భాగంగా విత్తనాలను విత్తెందుకు సమాయుత్తమై ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## షబ్బీర్ అలీ కి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 17

జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసానికి వెళ్లి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంఘం అధ్యక్షులు కంచర్ల లింగం మాట్లాడుతూ., ప్రభుత్వ సలహాదారు అలీ షబ్బీర్ బక్రీద్ పండుగ సందర్భంగా షబ్బీర్ అలీ కి ఆయురారోగ్యాలను ప్రసాదించి, రాజకీయ రంగంలో మరెన్నో పదవులు అధిరోహించాలని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. షబ్బీర్ అలీ ని కలిసిన వారిలో సంఘం అధ్యక్షులు కంచర్ల లింగం తో పాటు భూమేష్, ఆమెటి రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా అక్రమ నిర్మాణాలు ఆపేదెవరు.?

♦ పట్టించుకోని అధికారులు

♦ చోద్యం చూస్తున్న నాయకులు



కామారెడ్డి బ్యూరో, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్

అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో కామారెడ్డి పట్టణం ఒకటి. మూడు జిల్లాలకు కూడలిగా ఉన్నటువంటి ప్రాంతం ఇక్కడి నుండి హైదరాబాద్ కేవలం రెండు గంటలు మాత్రమే ప్రయాణంలో హైదరాబాద్ చేరుకోవచ్చు. అటువంటి కామారెడ్డి ప్రాంతంలో చుట్టుపక్కల మండలాల వారు, చుట్టుపక్కల గ్రామాల వారు సైతం కామారెడ్డి కేంద్రంలో జీవనం సాగించాలని ఉద్దేశంతో కామారెడ్డి కేంద్రంలో నివాసాన్ని ఏర్పరచుకుంటున్నారు. ఆ సందర్భంగా కామారెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపార రంగం జోరుగా కొనసాగుతుంది. దీంట్లో భాగంగా అక్రమార్కులకు వెన్నతో పెట్టిన విద్యగా ప్రభుత్వ స్థలాలను కాజేసి జోరుగా అపార్ట్మెంట్ల నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. అక్రమ పర్మిషన్లు తీసుకొని నిర్మాణం చేసి లోపాయకరంగా డబ్బులు ముట్టజెప్పి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. దీన్ని పట్టించుకున్న ఏ రాజకీయ నాయకుడు లేడు. అధికారులు అసలే పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని అపార్ట్మెంట్లో సెల్లార్ పర్మిషన్ లేకుండా గాని సెల్లార్తో పాటు జి ప్లస్, ఫోర్ ప్లస్ ఫైవ్ నిర్మాణాలు చేపడుతున్నారు. జి ప్లస్ త్రీ తర్వాత తర్వాత పర్మిషన్ హైదరాబాదు నుండి తీసుకోవాల్సి ఉంటుంది. ఎవరు తీసుకోకుండా ఇష్టరీతినా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. గత ప్రభుత్వం ఈ అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహించింది. అదే దృక్పథంతో ఈ ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుందని ఉద్దేశంతో నిర్మాణాలు ఆపడం ఆపకుండా ఏదేక్షగా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వాలు అనుమతి లేకుంటే అక్రమ కట్టడాలను నిర్మిస్తే చర్యలు తీసుకోవాలని సూచించిన అధికారులు మాత్రం నిద్ర మత్తు వదలడం లేదు. అక్రమ కట్టడాలపై మున్సిపల్ కమిషనర్లు నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ఇటీవల ఆదేశాలకు కూడా జారీ చేశారు. ఆయన ఆదేశాలను బేకాతార్ చేస్తూ మున్సిపల్ అధికారులుతోని కుమ్మక్కై భారీ అక్రమ షెడ్లు భవన నిర్మాణాలు భారీగా కొనసాగుతున్నాయి. అక్రమార్కులు అడ్డుకట్ట వేసేవారి లేకుండా పోయారు. ఇంత జరుగుతున్న మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు అన్న విమర్శలు కూడా వస్తున్నాయి. అక్రమ కట్టడాలకు చర్యలు ఎక్కడ అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమార్కుల నిబంధనలను గాలికి వదిలేసి కొంతమంది బడా నాయకుల అండదండలు ఉండటంతో పనులు కానిచేస్తున్నారు. దీంతో మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండిపడుతుంది. అక్రమ నిర్మాణాలు నిర్మిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని చాలా సందర్భాల్లో అధికారులు చెప్పిన వారిలో కదలిక కనిపించడం లేదు. రాజకీయ నాయకుల ఒత్తిడిలకు లోనై మామూళ్లకు అలవాటు పడి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. విధులను ఆచరించడంలో అధికారులు పూర్తిగా దూరమవుతున్నారు. టిపిఓ అధికారి ఉన్నాడా లేదా అన్న చందంగా మారిపోయింది. గతంలో టిపిఓ అనుమతులు లేకుండానే ఎన్నో నిర్మాణాలు జరిగినట్లు మున్సిపల్ సిబ్బంది చెప్తున్నారు. అధికారులకు ఫిర్యాదులు చేస్తే నోటీసులు ఇస్తామని చెబుతూ చేతులు దులుపుకోవడం తప్ప, అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై వివరణ కోరగా మా దృష్టికి రాలేదంటే చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను చేపడుతున్నటువంటి నిర్మాణదారులపై అక్రమ నిర్మాణాలను తీసుకోవాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్



సదాశివనగర్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్

త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాలలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం మృతి చెందిన తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్ద నివాళులర్పించారు. త్యాగరతిని వ్యాపింప చేయడమే బక్రీద్ ఉద్దేశమని అన్నారు. అన్ని గుణాల కంటే దాన గుణమే ఉత్తమమని ఈ పండుగ ప్రత్యేకత అన్నారు. హజరత్ ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ పండుగ జరుపుకుంటున్న ముస్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

సూర్య
మంగళవారం, 18 జూన్ 2024

# గల్ఫ్ బాధితుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య

**రామారెడ్డి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్**

గల్ఫ్ బాధితుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రామారెడ్డి మండలం అన్నా రం గ్రామంలో చోటుచేసుకుందిని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు సుద్దాల చిన్న సాయిలు వయసు ( 46 ) గల్ఫ్ ఏజెంట్ చేసిన మోసంతో అప్పుల బాధతోని తలలేక వారి వ్యవసాయ భూమి దగ్గర చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థుల కథనం ప్రకారం సుద్దాల చిన్న సాయిలు బేహ్రెయిన్ గల్ఫ్ వెళ్లడానికి రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామానికి చెందిన గల్ఫ్ ఏజెంట్ పల్లెం భరత్ అనే వ్యక్తి కంపెనీ వీసా కొరకు ఒక లక్ష యాభై వేలు రూపాయలు చెల్లించాడని చెప్పారు. .నెలలు గడుస్తున్నా ఇప్పటికీ బహ్రెయిన్ దేశానికి పంపక పోవడం , కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వకపోవడం అప్పుల బాధ భరించలేక కుటుంబం అప్పుల ఊ ఊపిలోకి నట్టేసింది. ఎవరికి చెప్పలేక చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. పూర్తిగా డబ్బులు ముట్టిన దేశం పోయి ఒకవైపు కుటుంబ పోషణ, మరో వైపు ఆర్థిక ఇబ్బందులూ తీర్చడానికి సుద్దాల చిన్న సాయిలును ఏజెంట్ బెహరాన్ పంపక ఎన్ని సార్లు అడిగినా ఏజెంట్ భరత్ స్పందించకుండా మొకం చాటేసీ తప్పించు కొని తిరగడంతో నే మృతుడు అప్పుల బాధ భరించలేక చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకుల దగ్గర దుబాయికి చెందిన ఓ కంపెనీ వీసా పైన పంపిస్తానని ఏజెంట్ ఒక్కొక్కరి దగ్గర ఎనబై వేల రూపాయలు చొప్పున ఇద్దరు యువకుల దగ్గర కలపి ఒక లక్ష ఆరవై వేల రూపాయలు తీసుకొని వారిని కంపెనీ వీసా కాకుండా టూరిస్ట్ వీసా పైన పంపించాడు. గత ఇరవై రోజుల క్రితం రామారెడ్డి పోలీస్ స్టేషన్లో పల్లెం భరత్ పైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. ఇలాంటి బ్రోకర్ ఏజెంట్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాం డ్ చేస్తున్నారు. ఇలాంటి బ్రోకర్ ఏజెంట్ ను నమ్మి మోసపోయి ఉరి వేసుకొని ఆత్మ బలిదానాలు చేసుకుంటున్నారు. ఇలాంటి వారి పైన చర్యలు తీసుకొని వారి పై కఠిన చర్యలు తీసుకొని అన్నారం గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని గ్రామ ప్రజలు పోలీసులను వేడుకుంటున్నారు.



ఏజెంట్లను తప్పించడంలో పోలీసుల పాత్ర ఉందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు . ఇంకో రెండు ప్రాణాలు బలికా కముందే జిల్లా ఎస్పీ సింధు శర్మ వెంటనే స్పందించి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సుద్దాల చిన్న సాయిలు కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. డబ్బులు తీసుకొని మోసం చేస్తున్న ఏజెంట్ భరత్ పైన కఠినమైన చర్యలు తీసుకొని మృతి చెందిన సాయిలు కుటుంబనికి న్యాయం చేయాలని కోరారు.

# ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల నియంత్రన చేయాలి,

- కామన్ ఫీజ్ విధానం తీసుకురావాలి.
- పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొల్లుగిరి కిరణ్ కుమార్



**కామారెడ్డి బ్యూరో, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్**

ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బాగులింగంపల్లి లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొల్లుగిరి కిరణ్ కుమార్ సూర్య బ్యూరో తో చరవాణిలో తెలుపుతూ., నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం విఫలమైనదని, ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలలో, కళాశాలలలో ఫీజులను నియంత్రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఫీజులను నియంత్రించాలి. కామన్ ఫీజ్ విధానం తీసుకురావాలి. దాదాపు గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థుల ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. దీని వల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యకు దూరమైయ్యే పరిస్థితి నెలకొంటున్నది. అదేవిధంగా రాష్ట్రం లో సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు చాలా చోట్ల అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. దీనివల్ల సౌకర్యాలు కరువై విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కోకొంటున్నారు. కావున తక్షణమే సంక్షేమ హాస్టల్లకు సొంత భావనలు నిర్మించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసిన డిఎస్సి 11062 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ప్రమోషన్లు ఇవ్వగా మిగిలిన పోస్టులు (6000లకు పైగా) కూడా ఈ నోటిఫికేషన్ కి కలిపి మెగా డీఎస్సీ అని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే కొత్తగా టెట్ క్వాలిఫై అవుతున్న విద్యార్థులకు డిఎస్సి కి సన్నద్ధం కావడానికి తగిన సమయం ఇవ్వవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు ఎన్. బాలరాజ్, జి. లింగం, చరణ్, సాయినాథ్, శివకుమార్ పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం

**బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 17**

బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి రెండు ఫిర్యాదులు స్వీకరించినట్లు అవి రెండు ఫిర్యాదులు సైతం గృహజ్యోతికి సంబంధించినవిగా ఉన్నట్లు త్వరగానే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఈ రోజు విద్యుత్ ప్రజావాణి లో పవన్ కుమార్ ఏ ఈ , సబ్ ఇంజనీర్ ప్రశాంత్, లైన్ ఇన్స్పెక్టర్ రామ్ సింగ్ మరియు సిబ్బంది వినియోగ దారులు తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి భక్తుల విరాళం

**బిక్కనూర్, జూన్ 1,7 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని తిప్పాపూర్ లో ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన వీరమల్లి వేణు 11 వేల 116 రూపాయలు, వీరమల్లి భరత్ కుమార్ 11 వేల ఒక వంద 16 రూపాయల విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ తాటిపల్లి సిద్ధి రాములు కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తమ వంతుగా విరాళాన్ని అందించిన భక్తులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు ఆలయ పూజారి ఉన్నారు.



# గాంధారిలో సమస్యలు పరిష్కరించాలి.

**గాంధారి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్**

గాంధారి మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు వినతి పత్రం సమర్పించారు. సోమవారం ఎల్లారెడ్డి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ను కలిసి సమస్యలను వివరించారు. మండల కేంద్రంలో ప్రధాన సమస్యగా ఉన్న నెహ్రూ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు, ప్రధాన విధులలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. గ్రామంలో నీటి సమస్య తీర్చాలని కోరారు. సంగెం రేవు, పోచమ్మ రేవు బ్రిడ్జి ని త్వరగా నిర్మించాలని కోరారు. అలాగే మండల కేంద్రానికి సంబందించిన పలు సమస్యలపై వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎంపీటీసీ బాలరాజ్, లైన్ రమేష్, జగ్మాల్ నాయక్ తదితరులు ఉన్నారు.



# ఎడపల్లి లో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం.

**ఎడపల్లి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్**

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల సబ్ స్టేషన్ కేంద్రంలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఈ బెనర్జీ మాట్లాడుతూ., ఎన్పీడీసీఎల్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ వినియోగదారులు సబ్ స్టేషన్ కేంద్రానికి వచ్చి వారి సమస్యలపై ఫిర్యాదు చెయ్యడం జరిగిందని, వినియోగదారులు ఫిర్యాదు చేసిన సమస్యలపై పరిష్కారం ఏ విధంగా జరుగుతుందో అనే స్థితి వివరణ వారు తెలిపిన ఫోన్ నంబర్ కి టెక్స్ట్ మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఫిర్యాదుల్లో తెలిపిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని, ఈ కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇ రవిచంద్ర, లైన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ రావు, సబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

## ట్రాన్స్కో ఏఈ సాయినాథ్

**లింగంపేట్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్**

విద్యుత్ ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లింగంపేట్ ట్రాన్స్కో ఏఈ సాయినాథ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ ప్రజావాణికి ఒక దరఖాస్తు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో శెట్టిపల్లి సంగారెడ్డి హరీష్ రావు, సబ్ ఇంజనీర్ ధర్మేందర్,అశోక్,లైన్మెన్లు యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ దినదిన అభివృద్ధికి దాతల సహకారం

## ఆలయ ప్రధాన అర్చకులు మురళి శర్మ

**రామారెడ్డి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్**

ఆలయ దినదిన అభివృద్ధికి దాతల సహకారం లభిస్తుందని ఆలయ ప్రధాన అర్చకులు మురళి శర్మ అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళి శర్మ , ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మైపాల్ రెడ్డిలు మాట్లాడుతూ, రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామ శివారులో వెలసిన శ్రీ స్వయం భు రాజరాజేశ్వర స్వామి దేవాలయం దినదిన అభివృద్ధికి దాతలు సహకారంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.ప్రతి సోమవారం ఆల యం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నారు . భక్తులు తెల్లవారు జామువనే పలు రాష్ట్రాల నుంచి చుట్టూ పక్కాల గ్రామాల నుండి విధ మార్గాల గుండా ఆలయానికి చేరుకొని నియమ నిష్ఠలతో పూజలో పాల్గొని జలాభిషేకం, పుష్పాభిషేకం, వివిధ రకాల పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం భక్తులను ప్రధానార్చ కులు మురళి వేదమంత్రోత్సవాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు .అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



# లింగంపేటలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**లింగంపేట్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్**

లింగంపేట్ మండల కేంద్రంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సోమవారం పెద్దవాగు ప్రాంతంలో ఉన్న ఈద్గా వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసారు.దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం చేసిన త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు మండలంలోని వివిధ గ్రామంలో మండల కేంద్రంలో ఘనంగా జరుపుకొని చిన్న పెద్దలు ఒకరికొకరు అలింగనం చేసుకున్నారు. ఈ ప్రార్థనలో ముస్లిం మత పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.



# మాయమైపోయిన పోలీసు నిఘా నేత్రాలు

- సమాచారమిచ్చి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ చర్యలు శూన్యం
- పోలీసు శాఖ వారు కెమెరాలు తీశారా లేదంటే దొంగలెత్తుకెళ్ళారా
- ప్రజలు వ్యాపారస్తుల స్వచ్ఛంద భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు ఎటు పోయినట్లు ..?
- ఎక్కువైపోతున్న ద్విచక్ర వాహనాల చోరీలు వారాంతపు సంతల్లో సెల్ ఫోన్ల చోరీల సంఖ్య



నాడు ఏర్పాటు చేసిన సిసి కెమెరా లో ఉన్న దృశ్యలు

**బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 17**

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల విధుల నిర్వహణ బాధ్యతలతో సమానమని ఒకప్పుడు నానుడి దాంట్లో భాగంగానే అప్పటి పోలీసు యంత్రాంగం ప్రజల్లో చైతన్యం తెచ్చి మరి దొంగతనాలు జరగకుండా అదేవిధంగా ఎలాంటి చిన్నపాటి గొడవలు జరిగిన ఏవైనా పెద్ద సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ అపరిచిత వ్యక్తుల ముఖ ఛాయాచిత్రాలతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో రికార్డు అయ్యి కేసుల పూర్వపరాలు కెమెరాలు రికార్డు చేసిన సాక్ష్యాలు దొంగలను పట్టించేవి. ఎలాంటి అల్లర్లు జరగకుండా శాంతి భద్రత పర్యవేక్షణ సైతం వాటి పర్యవేక్షణలోనే అప్పట్లో పోలీసు సిబ్బంది తక్కువగా ఉన్నప్పటికీ పనితనం ఎక్కువగా సీసీ కెమెరాలు పైనే ఉండడం ఆపై దొంగతనాల, మిస్సింగ్ కేసులను ఛేదించడంలోను నూటికి నూరు శాతం వాటి ద్వారానే సాక్షాలు లభిస్తూ కేసుల పరిష్కారం సైతం వేగం అవుతున్న నేటి రోజుల్లోనూ బిచ్కుంద మండల పోలీసు శాఖ సీసీ కెమెరాలు నిర్వహణ ఎంత నిర్లక్ష్యపు అంచులో గాలికి వదిలేసిందో వేళ్లపైనే లెక్క కట్టవచ్చు. వివరాల్లోకి వెళితే మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ లో గ్రామస్తులు మరియు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే దాతల ద్వారా స్వీకరించిన విరాళాలతో ఆయా గ్రామపంచాయతీ లోని గ్రామాల్లో అక్కడక్కడ ఏర్పాటు చేసుకొని పర్యవేక్షణ మరియు దొంగతనం నివారణ గ్రామ సంక్షేమాల శాంతి భద్రతల దృష్టితో ఏర్పాటు చేసుకున్న తరుణంలో బిచ్కుంద మండల కేంద్రంలో ఇటీవల గత పది సంవత్సరాల నుండి పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిర్వహణ బాధ్యతలు గాలికి వదిలేసిన చందంగా మారిపోయాయి దీంతో మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలు సైతం విచ్చలవిడిగా సాగుతున్నాయి కేవలం ఈ దొంగతనాల స్థానిక పోలీసుల దృష్టికి కొన్ని వస్తే పోలీసు దృష్టికి రానివి మరింకెన్నో ఉన్నాయి కారణం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లోని కెమెరాలు పనిచేస్తున్నాయా లేదో ఎప్పటికప్పుడు గమనించి వాటి పనితనాన్ని మెరుగు చేయాల్సిన పోలీసు శాఖ నిర్లక్ష్యం గా వ్యవహరించడంతో చాలా ప్రాంతాల్లో అవి తమ పని తాము నిర్వహించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాయి మరో ప్రాంతం అయినటువంటి అది సున్నితమైన ప్రాంతం గా పరిష్కారం పరిగణించబడే పెద్దతక్కడుపల్లి కి వెళ్లే మండల కేంద్రంలోని అతి ప్రధానమైన దారిలో ఒకే చోట నాలుగు వీధుల కూడలిలో ఏర్పాటు చేసిన నాలుగు సీసీ కెమెరాలు గత ఆరునెల నెలల నుండి కనిపించకుండా పోయాయి. దీంతో అర్ధరాత్రల్లో కొనసాగే అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లు సైతం తమ వేగ పరిమితికి మించి ఓవర్ ఫీడ్ స్పీడ్ తో దూసుకు వస్తూ అక్కడి జనావాస పరిస్థితులు శబ్ద కాలుష్యంతో చిన్న విన్నం చేస్తున్నాయి అంతేకాకుండా ఎవరైనా అనుకోకుండా ఆ సమయంలో బయటికి వస్తే ఆ స్పీడ్ దాటికి ప్రమాదాలు సైతం జరిగే అవకాశాలు సైతం ఉన్నాయి. ఈ విషయమై నాటినుండి విధి నిర్వహణలో ఉన్నటువంటి ఎస్సై మోహన్ రెడ్డి కి అప్పట్లోనే దృష్టికి తీసుకువెళ్లిన సందర్భంలో తాను కొత్తగా విధి నిర్వహణలో వచ్చానని కొంత సమయం పడుతుంది అంటూ చెప్పినప్పటికీ నేటి వరకు సదరు సిసి కెమెరాలు జాడే లేకుండా పోయింది సదరు సీసీ కెమెరాలు పోలీసు సిబ్బంది తీసుకువెళ్లారా? వారి ఆధీనంలోనే ఉన్నాయా? లేదంటే మరి ఎవరైనా దొంగలు ఎత్తుకెళ్లి పోయారా ?అనే విషయం మిస్టరీగా మారింది ఇలా పోలీసు అధికార యంత్రాంగం పర్యవేక్షణలోనే ఉన్నటువంటి సీసీ కెమెరాలు జాడ లేకుండా పోవడం అది కూడా ఉన్న కెమెరాలు సైతం తమ విధులను నిర్వర్తించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోవడం పోలీసు శాఖకి మాయని మచ్చ తెచ్చిపడుతోంది ఇకనైనా జిల్లా స్థాయి పోలీసు పోలీసు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కనిపించకుండా పోయిన సీసీ కెమెరాలు జాడ కనిపెట్టడంతో పాటు పనిచేయని స్థితిలో ఉన్నటువంటి సీసీ కెమెరాలను సైతం తమ పని తాము చేసుకునే తరహాలో శాఖాపరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టి మండల కేంద్రంలో ఇకనుండి దొంగతనాల నివారణలో ప్రధాన భూమిక పోషిస్తున్నటువంటి కనిపించని నాలుగు కెమెరాలు ఏర్పాటు సైతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ప్రభుత్వ సలహాదారుడికి బక్రీద్ శుభాకాంక్షల వెల్లువ

**బిక్కనూర్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:**

బక్రీద్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలికి, ఆయన కుమారుడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ కు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లి వేరువేరుగా శుభాకాంక్షలు తెలిపారు. షబ్బీర్ అలీని కలిసిన వారిలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు బల్యాల రేఖ సుదర్శన్, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు నరసింహారెడ్డి, మహిపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గజ్జె సురేష్, డాక్టర్ విట్టల్ రెడ్డి, నీల ఆంజనేయులు, ఉమ్మడి జిల్లాల డిసిసిబి డైరెక్టర్ లింగాల కిష్ట గౌడ్, మండలంలోని అన్ని గ్రామాల పార్టీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



# ఆసుపత్రి నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే .

♦ రోడ్ల అభివృద్ధి కి 36 కోట్ల నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు.



ఎల్లారెడ్డి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గవర్నమెంట్ ఆసుపత్రి ని సోమవారం ఆకస్మిక తనిఖీ చేసారు. ఆసుపత్రి రిజిస్టర్ ను పరిశీలించారు. రోగులతో ముచ్చటించి ఆసుపత్రి లో గల సౌకర్యలను, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎటువంటి సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. నియోజకవర్గం లో ఎటువంటి అవినీతి జరిగిన సహించేది లేదు. ఎవరు అవినీతికి పాల్పడిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలో 36 కోట్లు రూపాయలు కొత్తగా రోడ్లు మరియు బ్రిడ్జి ల నిర్మాణం కొరకు 36 కోట్లు రూపాయలు మంజూరు చేయడం జరిగిందనీ తెలిపారు. మారుముల గ్రామాలకు కూడా రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ షెడ్యూలుని విడుదల చేసారు. మండలాలలో ఏవైనా సమస్యలు ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పల్లె దావఖానా నిర్మాణానికి మోక్షం ఎప్పుడో ?

■ నిర్మాణానికి నిధులు కరువు.



బిక్కనూర్, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్:

ప్రజలకు మెరుగైన ఆరోగ్య వైద్య సేవలు అందించేందుకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం గ్రామాలలో పల్లె దావఖానాలను నిర్మించింది. ఇందులో భాగంగా మండల కేంద్రంలో రెండు ఆరోగ్య ఉప కేంద్రాలు ఉండగా, మొదటి ఆరోగ్య ఉప కేంద్రానికి సొంత భవనం నిర్మించి ప్రారంభించారు. రెండవ పల్లె ఆస్పత్రి నిర్మాణానికి స్థానిక గ్రామపంచాయతీ ఎదుట చమన్ ప్రాంతంలో ప్రభుత్వ స్థలంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ 20 లక్షల నిధులతో నిర్మించేందుకు గత సంవత్సరంలో పనులు ప్రారంభించారు. దీంతో పనులు వేగవంతంగా కొనసాగి స్లాబు వరకు నిర్మాణ పనులు పూర్తి కాగా, ఎన్నికల కోడ్ రావడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. తరువాత జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న మిగతా పనులు పూర్తి కాకపోవడంతో చిన్నారుల టీకాల కోసం ఎమ్మార్వో కార్యాలయం వద్ద అద్దె భవనంలో కొనసాగుతున్న ఆరోగ్య ఉప కేంద్రానికి వెళ్లవలసి వస్తుందని చిన్నపిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్న ఆరోగ్య ఉపకేంద్రం పట్టణానికి చివరగా ఉండడంతో బాలింతలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ఆరోగ్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా నిర్మాణ పనుల విషయంపై పంచాయతీరాజ్ ఏఈ సోహెల్ ను వివరణ కోరగా అక్టోబర్ నుండి నిధులు మంజూరు కాకపోవడంతో పనులు ఆగిపోయినట్లు, నిధులు మంజూరు కాగానే నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. ఏది ఏమైనా ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణానికి నిధులు కేటాయించి త్వరగా నిర్మాణ పనులు చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు.

ఎడపల్లి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండగ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకున్నారు. అదేవిధంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈ సందర్భంగా ఎడపల్లి ఎంపిటిసి జావీద్ బాబా మాట్లాడుతూ., ఉదయం నుండి ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రార్ధనలు చేసి, ఒక్కరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియచేసుకున్నారని, చిన్న పెద్ద కులమత భేదాలు లేకుండా పండుగను సజావుగా జరుపుకోవాలని కోరారు. ఎటువంటి తారతమ్యాలు లేకుండా అందరూ కలసి మెలసి ఇలాంటి పండగలు ప్రశాంతంగా నిర్వహించుకొని ఐక్యతతో దేశాన్ని ఎంతో ఉన్నత స్థాయిలో తీసుకువెళ్లేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అయన పేర్కొన్నారు.



# రాజుల కుంట, నాగన్న కుంట కబ్జా గురించి

## ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందించిన ఆయకట్టు రైతులు.

ఎల్లారెడ్డి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మండల కేంద్రం లో కబ్జా కు గురి అయిన రాజుల కుంట, నాగన్న కుంటలను రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో జాయింట్ సర్వే నిర్వహించి, కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ఆయా కట్టుకు సంబంధించిన రైతులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. దానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు స్పందించి వెంటనే కుంటల కబ్జా విషయాన్ని పరిశీలించాలని ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు సల్ల రామచందర్, సల్ల రాములు, కుర్మా సాయిలు, శ్రీనివాసులు, విద్య రవికుమార్, పూజారి శ్రీనివాస్, మరాఠీ పర్వయ్య, పూజారి రాములు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.



# త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ

♦ మైనార్టీలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుంది

♦ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

కామారెడ్డి, జూన్ 17, సూర్య మేజర్ న్యూస్

సోమవారం కామారెడ్డి పట్టణంలోని కోర్టు ఆవరణలో బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపి ముస్లిం మత పెద్దలు పండుగ విశిష్టత గూర్చి ముస్లిం సోదరులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అల్లి మాట్లాడుతూ., బక్రీద్ పండుగ సందర్భంగా ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ముస్లింల పట్ల రిజర్వేషన్లలో సానుకూలంగా ఉందని, ముస్లింలందరినీ రాష్ట్ర ప్రభుత్వం అక్కున పెట్టుకుని చూసుకుంటుందని తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులందరూ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఒకరినొకరు అలింగణం చేసుకున్నారు. పార్టీలకతీతంగా అన్ని పార్టీల ముస్లిం మత పెద్దలు అందరూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడం సంతోషం వ్యక్తం చేశారు. ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు సమస్త జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్థకత చేకూరుతుందని సందేశాన్ని బక్రీద్ పండుగ విషయమానవాళికి అందిస్తుందని షబ్బీర్ అలీ అన్నారు. బక్రీద్ పండుగ భక్తి త్యాగం ప్రజల్లో పెంపొందిస్తుందని సకల మత విశ్వాసాలను సాంప్రదాయాలను గౌరవిస్తూ రాష్ట్రంలో దేశంలో పాలన కొనసాగాలని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా కలిసిమెలిసి జీవించేలా గంగా జమున తహసీబ్ ను కాపాడుకుంటూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాతో ప్రార్థించమని తెలిపారు. తెలంగాణ ఆధ్యాత్మిక పరంపరను కొనసాగాలని జిల్లా దయ ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ ప్రార్థనలో కాంగ్రెస్ సీనియర్ ముజీబుద్దిన్ భాష, అంజాద్ షేర్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.



# బిచ్కుంద మండలంలో ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు

బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 17

బిచ్కుంద మండలంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ పండగ వేడుకల్లో భాగంగా ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద ఉదయాన్నే వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసుకుని అనంతరం ఒకరినొకరు ఆలై బలై నిర్వహించుకొని తమ ఆప్తమిత్రులు బంధువులతో కలిసి తేనీటి విందు కార్యక్రమాలు సైతం కొనసాగించారు. ఈ బక్రీద్ పండగ సందర్భంగా తమ ఆరాధ్య దైవాలకు తమ మొక్కుల రూపంలో తలనీలాల సమర్పణ తో పాటు కుర్బానీ కార్యక్రమాలను సైతం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొని ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు ఈ పండగ కార్యక్రమాలు మండల వ్యాప్తంగా మత కుల మతాలకతీతంగా తమ తమ స్నేహితులను బంధువులను ఆహ్వానించుకొని పండగ కార్యక్రమంలో భాగంగా తేనేటి విందులను ఇచ్చి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.